


మంగళవారం | 13 | మే | 2025 | పేజీలు: 3

### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి

# తదుపరి చర్యలు తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (76) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం కోసం గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక స్థల పరిశీలన

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 12. సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారుల ఎంపిక చేయడం జరిగింది స్థల పరిశీలన తాడ్కోల్ గ్రామంలో దుబ్బ కాలనీలలో ఇందిరమ్మ ఇంటి స్థల పరిశీలన అధికారులు ఇంటింటికి తిరిగి నమోదు చేయడం జరిగింది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గజానంద్ ఏఈ, జూనియర్ అసిస్టెంట్ విజయ్ ,కారోబార్ హన్మండ్లు మరియు గ్రామస్తులు షేక్ ఖాసీం, మాజీ కౌన్సిలర్ అహ్మద్ ,పాల్గొనడం జరిగింది.



### లక్ష్మీనరసింహస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12.** మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స ములో భాగంగా సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవం లో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వేసవికాలంలో భక్తులకు దాహార్తి తీర్చడానికి వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం చాలా మహిమలు గలదని ఒక ముస్లిం ఆయన నాతో ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన ..మిగతా 2లో



### దేశ సైనికుల కోసం

## ప్రత్యేక పూజలు

**ప్రజా జోతి బీర్కూర్ మే12.** దేశ సరిహద్దుల్లో దేశ భద్రత కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న సైనికుల ఆరోగ్య, వారి క్షేమం కోసం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఈ రోజు బీర్కూర్ మండల కేంద్రంలో శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించాడం జరిగింది గత కొన్ని రోజుల క్రితం పాక్, భారత్ మధ్య జరిగిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన సైనికుల ను దేశ ప్రజలు ఎప్పటికీ మార్చి పోరు అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ మాట్లాడుతూ పాకిస్థాన్ చేసిన దాడులకు కి భారత్ సమర్థవంతంగా ఎదురు కొంటున్నది భారత్ కొట్టిన దెబ్బ కి పాకిస్థాన్ కోలుకోడానికి కొన్ని ఏళ్లు పడుతుంది అన్నారు అలాగే దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు మన దేశానికి ప్రధాని గా ఉండడం ఎంతో అదృష్టం అన్నారు ఈ రోజు ప్రపంచ దేశాలు మొత్తం భారత్ దేశం పైపు చూస్తున్నాయి దానికి కారణం నరేంద్ర మోడీ గారు అని అన్నారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ %జూశీЛ% నీ స్వాధీనం చేసుకుంటున్నా%శీ జూశీЛ% నీ భారత్ కి అప్పగించాలని నిన్న దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు చెప్పిన మాటలు రానున్న కాలంలో భారత దేశం అఖండ భారత్ ఏర్పాటుకు సుభ సూచిక అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ మండల ఉపాధ్యక్షుడు చెపురీ హన్మాన్లు, బిజెపి సీనియర్ నాయకులు మేత్రి సాయిలు, బీర్ గోంద, సాయి బాబా, వడ్ల బస్వరాజు, పండారి, ఉప్పు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

స్వామివారు అన్నారు.ఎండలు మండి పోతున్న సమయంలో కూడా భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని ఆలయానికి రోడ్డు మరియు కరెంటు ఏర్పాటు చేసే భాగ్యం నాకు కల్పించారు. కమలాకర్ రెడ్డి చైర్మన్ గా గుడి అభివృద్ధి చాలా కష్టపడుతున్నందునే అందుకే రెండోసారి చైర్మన్ గా నియమించడం జరిగిందని,చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రతి ఆదివారం జనాలతో కిక్కిరిసిపోతుంది కోరికలు కోరుకున్న వారికి కొంగు బంగారం అవుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి.నాయకులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,నౌసినాయక్,సుతారి రమేష్,నారెడ్డి మోహన్ రెడ్డి,పండ్ల రాజు ఐరేని సందీప్,కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,సుధాకర్ రెడ్డి,పుట్నాల శ్రీనివాస్,గోనె శ్రీనివాస్, దేవరాజ గౌడ్,అశోక్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం





మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 12. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు జరుగుచున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఐదవ రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా చూడముచ్చటగా కన్నుల పండుగగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి జీలకర్ర బెల్లం లక్ష్మీనరసింహస్వామి అమ్మవార్ల తలపైన పెట్టడం జరిగినది. అనంతరం అమ్మవారికి మాంగల్య ధారణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి దంపతులు లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో శ్రీధర్ రావు కమిటీ డైరెక్టర్లు మరియు వేద పండితులు అర్చకులు వివిధ జిల్లాలలో నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. వివాహానంతరం ఒడిబియాలు పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది.



## శ్రీ సరస్వతీ విద్యా మందిర్‌లో సంస్కార సాధన ముగింపు కార్యక్రమము

బాల్కొండ ఆర్ సి మే 12 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో ప్రవేట్ పాఠశాలలో శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఏప్రిల్ 28వ తేదీ నుండి మే 11వ తేదీ వరకు సంస్కార సాధన వర్గను నిర్వహించడం జరిగింది. ఈ వర్గలో విద్యార్థులు సూర్య నమస్కారాలు, యోగ, సంగీతము, క్లాసికల్ డాన్స్, భగవద్గీత శ్లోకాలు, వేద గణితము ను నేర్చుకున్నారు. ఈరోజు ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలపై ప్రదర్శనలు ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు వి. శంకర్ , ప్రధాన కార్యదర్శి జి నర్సయ్య , ప్రధానాచార్యులు రాస రవికుమార్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి , విద్యార్థులకు శిక్షణను ఇచ్చిన ఆచార్యులు ఎస్ నరేష్ , బి. సుమలత, ఆర్ రవికుమార్, అరె మోహన్, సిహెచ్ కార్తీక్, ఎన్. రాకేష్, పీ మంజుల, జే. అపూర్వ అలాగే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పి. సాయిచరణ్, బి రమాదేవితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చలేక, మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12. అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై కామారెడ్డి పట్టణంలోని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. కామారెడ్డి పట్టణం, బాంబే కాలనీలో నివసిస్తున్న జోగ్రిగల ఓం ప్రకాష్, ( 51 ) ఓ వాణిజ్య దుకాణంలో గుమాస్తా పనిచేసే ఇతను తేదీ 11-5-2025 నా రాత్రి సమయంలో, మద్యానికి బానిసై అప్పులు తీర్చలేక గుర్తుతెలియని యాసిడ్ లాంటి దానిని తాగి అరుస్తుండగా, అది గమనించిన అతని భార్య అయినా జోగ్రిగల శకుంతల అతనిని చికిత్స నిమిత్తమై కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు, అక్కడినుండి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి షిఫ్ట్ చేసి చికిత్స చేయిస్తుండగా, సోమవారం తేదీ 12-5-2025 నా ఉదయం సమయంలో చికిత్స పొందుతూ ఓం ప్రకాష్ చనిపోయినాడు అని, అతని భార్య అయిన శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనీ, పోస్టుమార్టం అనంతరం మృతిని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందనీ పట్టణ పోలీసులు తెలిపారు.



## మద్నూర్ లక్ష్మీ నారాయణ ఆలయంలో మహా అన్న ప్రసాదం

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 12 జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండల కేంద్రంలోని రథంగల్లి ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ రథోత్సవాలు భాగంగా సోమవారం ఆలయ ఆవరణంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆశీస్సులతో మహా అన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేకు సన్నిహితులైన హన్మండ్లు గురుస్వామి వాట్నాల్ రమేష్ వారి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆలయ సభ్యులు మాట్లాడుతూ...అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదు. అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం అంటే సాక్షాత్తు ఆ కాశీ అన్నపూర్ణ అమ్మవారి అనుగ్రహం తప్పనిసరి కావాలి. ఆ అమ్మను నిత్యం కొలిచేవారికి అన్నపానాదులకు ఎటువంటి లోటు ఉండదన్నారు. సోమవారం రథ్ పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనారాయణ్ మందిర్ రథంగలీ మద్నూర్ లో మహా అన్న ప్రసాద అన్నదాత జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్మికాంతరావు కు ప్రతేక్య ధన్యవాదాలు తెలిపారు.

## జీవితంపై విరక్తితో మహిళా ఆత్మహత్య



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 12: కామారెడ్డి పట్టణంలోని జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు ఒక గ్రామంలో తెలిపారు కామారెడ్డి విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న మంగళ శ్రీ విద్య వయసు ఆయన బాలకృష్ణతో విడిగా ఉంటూ ఆమె సోదరీ అయిన మంగలి శ్రీమతి తో కలిసి విద్యానగర్లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు శ్రీ విద్య కల్లు తాగడం గుట్కాలు తినడం మొదలగు చెడు అలవాట్లు బానిసై వేళా పాల లేకుండా ఎక్కడ పాడితే అక్కడ తిరుగుతూ ఉండేదని శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీ విద్య తిరిగి తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇంటికి వచ్చి రూమ్ లో గడియ పెట్టుకొని పడుకున్నదని కుటుంబ సభ్యులు కల్లు తాగి పడుకున్నది అనుకున్నారు లేపడానికి ఎంతసేపు డోర్ కొట్టిన పోయేసరికి ఆమె సోదరి శ్రీమతి సోమవారం ఉదయం సమయంలో ఆమె తల్లి తమ్ముడు కుటుంబ సభ్యులకు తెలియజేయగా అందరూ వచ్చి డోర్ తీయడానికి ప్రయత్నించిన లోపల నుండి గడియ పెట్టడం వల్ల గట్టిగా తోసి డోరు పగలగొట్టి లోపలికి వెళ్లి చూసేసరికి శ్రీవిద్య చున్నీతో ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయి ఉన్నది ఈమె చెడు అలవాట్లకు బానిసై జీవితంపై విరక్తితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఆమె సోదరి అయినా మంగలి శ్రీమతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది పోస్టుమార్టం అనంతరం మృతురాలి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బాల్కొండ ఆర్ సి మే 12 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఘనంగా జరిగిన1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పల్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత. పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు అయినా మాణిఖ్యాల శ్రీనివాస్ అద్యకత న జరిగింది ఈ కార్యక్రమం ఆర్గనైజర్ గా చెవున.గంగాధర్ వ్యవహరించారు కార్యక్రమం వివరాలుజ్యోతి ప్రజ్వలనసరస్వతీ మాతకు పూజ తమకు విద్యను అందించి మరణించిన ఉపాద్యాయులు సుందరయ్య, గంగారాం, వెంకటరమణ, యాకుబ్, కొరకు మౌనం పాటించారు పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమం జ్ఞాపకా లు ఉపాద్యాయుల ఉపన్యాసాలు ఇచ్చారు పిల్లల తొ తమ అనుబంధం, విద్యార్థుల చిలిపి చేస్టలు.వారికి స్ఫూర్తి నింపుతు మాట్లాడినార ఉపాద్యాయుల కు సన్మాన విద్యార్థులను సన్మానించారుతమతో పాటు చదువు కొని పోలీసు ఉద్యోగం %వా×% సాదించిన నరేష్ ను ఘనంగా సన్మానించారు. విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు లైవ్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, మోహన్, జయచంద్,శ్రీనివాస్, నర్సయ్య, బాలరాజ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12 కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఉసికే లక్ష్మణ్ (45) ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి దోమకొండ శివారులో ని కుడి చెరువు లో పడి ఆత్మహత్య చేసుకొని మరణించినాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు లక్ష్మణ్ అను వ్యక్తి కి గత 8 సంవత్సరాల క్రితం పెద్దపేగు సర్జరీ కాగా అప్పటినుంచి తరచుగా నొప్పితో బాధపడుతుండేవాడు. ఈ విషయంలో నిన్న ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి దోమకొండ శివారులో ని కుడి చెరువు లో పడి ఆత్మహత్య చేసుకొని మరణించిన్నాడు అని తన భార్య ఉసికే భవాని సోమవారం ఇచ్చిన పిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ జానీ భాష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



మల్తుమ్మెద సొసైటీ కార్యదర్శి సందీప్

నాగిరెడ్డిపెట్,మే12(ప్రజాజ్యోతి): లింగంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినా కొనుగోళ్లలో వేగవంతం లేదని, దీంతో గ్రామంలో ధాన్యం నిల్వలు పేరుకుపోయి ఉన్నా యని, అందువల్ల ధాన్యం కొనుగోలుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన రైతులు కోరారు. మల్తుమ్మెద సొసైటీ పరిధిలోని లింగంపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ గ్రామంలోని పెద్దరైతు,మధ్య తరగతి రైతులు వరి ధాన్యంను కొనుగోలు చేసారని,చిన్న సన్న కారు రైతులమైన మా ధాన్యంను కొనుగోలు చేయడం లేదని,తూకం వేసి పెట్టిన ధాన్యం లారీలు రాకపోవడంతో అలాగే ఉంటున్నాయని ఔటన్ పేర అడిగిన ధాన్యం మిలర్లకు ఇవ్వకపోవడంతో లారీలు ఖాళీ కాగా ధాన్యంను తూకం వెయ్యడంలేదని అంతా అయిపోయిన తర్వాత కొంతకు చెన్ని పట్టాలని సెంటర్ నిర్వాహకులు అంటున్నారని ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన రైతులు కోరారు.

ఔటన్ పేరిట ధాన్యం తరుగుతో లారీలను ఆపుతున్న మాట వాస్తవమేనని అధికారులతో మిలర్లతో చర్చించి లారీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# డిగ్రీ విద్యార్థుల్లో అయోమయం



## ప్రభుత్వం స్కాలర్షిప్,ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 12: కామారెడ్డి రాష్ట్రంలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు అకడమిక్ క్యాలెండర్ కు అనుగుణంగా జరగకపోవడం వల్ల విద్యార్థులందరూ అయోమయంలో వున్నారనీ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు అన్నారు.గత నెల 16వ తేదీ నుండి ప్రారంభం కావాల్సిన 2,4,6 సెమిస్టర్ పరీక్షలని ప్రయివేట్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించలేమని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నామని, పరీక్షలు జరపబోమని కళాశాల యాజమాన్యాలు తెలిపారని అన్నారు. ఈ నెల 14 నుండి పరీక్షలు జరపాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో,యూనివర్సిటీ పరిధిలోని సుమారు 15 వేల మంది విద్యార్థులు పరీక్షలు యధావిధిగా జరుగుతాయో లేవోనని అయోమయంలో ఉన్నారన్నారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు తదుపరి ఉన్నత చదువులు పీజీ,బీఈడీ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు.బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత చదువుల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేయాలని, కళాశాలల యాజమాన్యాలు పరీక్షలు సకాలంలో జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్, రాము, ప్రభంజన్, రవి, రాజేందర్,కిరణ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం

## ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, ఐపీఎస్



కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 12. ప్రతి కాలనీలో సీసీ టీవీ కెమెరాలో అవసరమేనని కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణం లోని ఇందిరానగర్ డబల్ బెడ్ రూమ్ ల సముదాయంలో ఏర్పాటు చేసిన 30 సీసీటీవీ కెమెరాలను సోమవారం ఏఎస్పీ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజలను అభినందిస్తున్నానన్నారు. ఈ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం నిజముగా అద్భుతం గా ఉందనీ, కేవలం దిగువ, మధ్య తరగతి కి చెందిన ప్రజలు ముందుకు వచ్చి, తలా కొంత డబ్బు జమ చేసుకుని, మొత్తం అందాజ 2లక్షల రూపాయలతో సోమవారం సీసీటీవీ కెమెరాలు ఏర్పరచుకుని, మాతో ప్రారంభింప చేసి, పోలీస్ లకు సహకరించినందుకు, ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు. సీసీటీవీ కెమెరాలు అనేవి నేర పరిశోధనలో, నేరాలను అరికట్టడం లో, నేరస్థులను పట్టుకోవడం లో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అంతేగాక ఒక్క కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం అని పేర్కొన్నారు. గొప్ప పని చేసిన కాలనీ వాసులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఆర్థికంగా పేదరికం లో ఉన్న కూడా, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కు సహకరించడం గొప్ప మానవతా దృక్పథం అని కొనియాడడం జరిగింది. ఈ విధముగా మిగతా కాలనీ లలో నివసించే ప్రజలు కూడా స్వచందముగా ముందుకు వచ్చి, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్సై. శ్రీరామ్, సిబ్బంది కమలాకర్ రెడ్డి, విశ్వనాథ్, అజర్, సంపత్, నర్సారెడ్డి, కాలనీ వాసులు రాజు, ముజాహెద్, షాదుల్, మహిళలు, ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# చేపల వేటకు వెళ్లి పాముకాటుకు గురై వ్యక్తి మృతి

నాగిరెడ్డిపేట్,మే12(ప్రజాజ్యోతి): చేపల వేటకు వెళ్లి పాముకాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని అచ్చాయిపల్లి గ్రామంలో చేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెస్త అశోక్(47) చేపల పడుతూ జీవించేవాడని ఆదివారం గ్రామ శివారులోని ఊర చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి ఊర చెరువులో వలపరిచి ఒడ్డున పడుకొని ఉండగా ఏదో గుర్తుతెలియని విషపుపాము కాటు వేసిందని గుర్తించిన అశోక్ కుటుంభ సభ్యులకు తెలుపగా



వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం మృతి చెందాడని భార్య భారతి ఫిర్యాదులో పేర్కొన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.



# ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను కాపాడిన కానిస్టేబుల్

## కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12. కామారెడ్డి జిల్లాలో నసురుల్లాబాద్ గ్రామంలో ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను కానిస్టేబుల్ కాపాడిన ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్పీ ఆ కానిస్టేబుల్ ను అభినందించినట్లు జిల్లా పోలీసులు తెలిపారు.సోమవారం సాయంత్రం సుమారు 6:00 గంటల సమయంలో నస్రుల్లాబాద్ బస్టాండ్ వద్ద ఓ మహిళ ఆర్టీసీ బస్సు దిగిన వెంటనే "తాను చనిపోతానంటూ" పరిగెత్తడం గమనించిన స్థానిక వ్యాపారి వెంటనే నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ అప్రమత్తమై తక్షణమే బైక్‌పై సంఘటన స్థలానికి వెళ్లి, నిజాంసాగర్ మెయిన్ కెనాల్ వైపు పరిగెడుతున్న మహిళను వెతికి పట్టుకొని, నచ్చజెప్పి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు